మధిర : సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న వైర్లెస్సు

పెనుబల్లి : సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న కార్యకర్తలు

తల్లాడ : సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర ఫెక్సీలతో నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

- ఎస్సీల తలరాతను మార్చుతున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే..
- 'దళితబంధు' ప్రకటన సంబురాల్లో బీఆర్ఎస్ నేతలు, దళితులు
- సత్తుపల్లి నియోజకవర్గం, 'బోనకల్లు'లో అంబరాన్నంటిన సంబురాలు
- బోనకల్లు మండలంలో 1,500 బైకులతో జడ్పీ చైర్మన్ భారీ ర్యాలీ
- సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర, జడ్పీ చైర్మన్ ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు

దళిత బాంధవుడు కేసీఆర్



రామానుజవరంలో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే సండ్ర చిత్రపటాలకు పూలాభిషేకం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, దళిత సోదరులు

మధిర/వేంసూరు/తల్లాడ/సత్తుపల్లి రూరల్/పెనుబల్లి, అక్టోబర్ 1: దళిత బాంధవుడు సీఎం కేసీఆర్ అని ఖమ్మం జడ్పీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్‌రాజు పేర్కొన్నారు. ఎస్సీల తలరాతను మార్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. మధిర నియోజకవర్గంలోని బోనకల్లు మండలంలోనూ, సత్తుపల్లి మండలంలోని అన్ని మండలాల్లోనూ దళితబంధును అమలు చేస్తామంటూ శనివారం నాటి జిల్లా పర్యటనలో మంత్రి కేటీఆర్ ప్రకటించడం, ఆ వెంటనే జీవోలు జారీ కావడంతో ఆయా మండలాల్లో ఆదివారం సంబురాలు మిన్నంటాయి. ఆయా మండలాల్లోని అన్ని గ్రామాల్లోనూ బీఆర్ఎస్ నాయకులు, దళితులు కలిసి సీఎం కేసీఆర్, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు, పుష్పాభిషేకాలు చేశారు. బోనకల్లు మండలంలోని 22 గ్రామాల నుంచి దళితులు పెద్ద సంఖ్యలో వచ్చి జడ్పీ చైర్మన్‌కు కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు. జడ్పీ చైర్మన్ ఆధ్వర్యంలో రావినూతల గ్రామం నుంచి బోనకల్లు వరకు 1,500 బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామాల నుంచి తరలివచ్చిన మహిళలతో కలిసి రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చెర్మన్ కొండబాల కోటేశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజులు బోనకల్లులో ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం ఎస్సీ కాలనీలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ మాట్లాడుతూ.. అడినిన వెంటనే బోనకల్లు మండలాన్ని దళితబంధుకు ఎంపిక చేసి సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. అలాగే ఆయనను మూడోసారి ముఖ్యమంత్రిని చేసి రుణం తీర్చుకుందామని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు చేబ్రోలు మల్లికార్జునరావు, బంధం శ్రీనివాసరావు, బాణోతు కొండా, వేమూరి ప్రసాద్, గద్దల వెంకటేశ్వర్లు, వెంగళ కనకయ్య, చావా వెంకటేశ్వరరావు, కరివేద సుధాకర్, కొమ్మినేని ఉపేందర్, జెర్రిపోతుల రవీందర్, కిన్నెర పాపారావు, తమ్మారపు భ్రూహ్యయ్య, పారా ప్రసాద్, కంచర్ల బాబు, పోటు వెంకటేశ్వర్లు, పిల్లిరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సత్తుపల్లి నియోజకవర్గంలో..

సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ సంబురాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. దళితుల అభ్యున్నతికి పాటుపడుతున్నది బీఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమేనని స్పష్టం చేశారు. దళితబంధు పథకానికి నియోజకవర్గంలోని అన్ని మండలాలూ ఎంపిక చేసిన సీఎం కేసీఆర్‌కు, ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. ఈ సందర్భంగా అన్ని గ్రామాల్లోనూ సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, అజయ్, ఎమ్మెల్యే సండ్ర ఫ్లెక్సీలకు క్షీరాభిషేకాలు, పుష్పాభిషేకాలు చేశారు. వేంసూరు, తల్లాడ, సత్తుపల్లి, పెనుబల్లి మండలాల్లో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పుచ్చకాయల శంకర్‌రెడ్డి, సర్పంచ్ శీలం కోటారెడ్డి, పిల్లి కృష్ణ, నల్లంటి ఉదయలక్ష్మి, తుమ్మూరి సరస్వతి, బొగ్గు విజయలక్ష్మి, పాలకుర్తి సునీత, కాలినేని వెంకట్‌రావు, మోరంపూడి ప్రదర్స్, పాలకుర్తి రాజు, ఒగ్గు శ్రీను వాసిరెడ్డి, ఐనంపూడి సత్యనారాయణ, రవి, శ్రీనివాసరెడ్డి, సిద్దయ్య, నాగేంద్ర, పురుషోత్తం, చల్లా రవీందర్‌రెడ్డి, సామేలు, కనగాల వెంకట్రావు, లక్కినేని అలేఖ్య, చెక్కిలాల మోహన్‌రావు, తేజావత్ తావునాయక్, కోటగిరి సుధాకర్ బాబు, తేళ్లూరి నాగేశ్వరరావు, భూక్యా ప్రసాద్, కొత్తగుండ్ల అప్పారావు, గువ్వల వెంకటరెడ్డి, కాక సీతారాములు, రాయపుడి మల్లయ్య, ఎసికే గౌస్, పాన్నెం నాగేశ్వరరావు, వంగా గిరిజాప్రదీప్, గంధం దుర్గయ్య, వంగా చిన్నపండు, తోట వెంకటేశ్వరరావు, గద్దం పండు, మద్దెల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎస్సీ కుటుంబానికీ 'దళితబంధు'

- కల్లూరు సంబురాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య
- మండలంలో రూ.25 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- చెన్నూరు గ్రామంలో బీఆర్ఎస్‌లోకి 15 కుటుంబాల చేరిక

చెన్నూరులో బతుకమ్మతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

కల్లూరు, అక్టోబర్ 1: నియోజకవర్గంలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఎస్సీ కుటుంబానికీ 'దళితబంధు' పథకాన్ని వర్తింపజేస్తామని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య పేర్కొన్నారు. నియోజకవర్గానికి దళితబంధును ప్రకటించిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నామని అన్నారు. నియోజకవర్గానికి దళిత బంధు మంజూరైన సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కల్లూరు మండలంలో ఆదివారం నిర్వహించిన సంబురాలకు ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం మండలంలోని చిన్నకోరుకొండి గ్రామంలో రూ.25 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. గ్రామంలో ఎమ్మెల్యే సండ్ర పర్యటించడంతో గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. సొసైటీ చైర్మన్ చావా వెంకటేశ్వరరావు, జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, ఎంపీపీ బీరవల్లి రఘు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు అధ్యర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ.. సత్తుపల్లి నియోజకవర్గానికి దళితబంధు కావాలని మంత్రి కేటీఆర్‌ను తాను కోరానని, అందుకు ఆయన అంగీకరించి సత్తుపల్లి సభలో ప్రకటన చేశారని అన్నారు. ఆ తరువాత సీఎం కేసీఆర్ ఆనారోగ్యంగా ఉన్నప్పటికీ గంట వ్యవధిలోనే జీవోను జారీచేయించారని అన్నారు. సీఎం కేసీఆర్‌కు, మంత్రి కేటీఆర్‌కు జీవితాంతం రుణపడి ఉం టామని అన్నారు. అనంతరం చెన్నూరు గ్రామంలో గ్రామస్తులు బతుకమ్మలతో, పూలతో ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. చిన్నకోరుకొండిలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీలకు ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే సండ్ర క్షీరాభిషేకం చేశారు. అదేవిధంగా రైతులకు రుణమాఫీ చెక్కులను, లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ ఎన్నికల్లో తనకు అధిక మెజార్టీ అందించాలని కోరారు.

బీఆర్ఎస్‌లోకి 15 కుటుంబాలు..

మండలంలోని చెన్నూరు గ్రామంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ పాలెపు రామారావు అధ్యర్యంలో కాంగ్రెస్, టీడీపీ నుంచి 15 కుటుంబాల వారు బీఆర్ఎస్‌లో చేరారు. వీరందరికీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు బీర వల్లి రఘు, కట్టా అజయ్‌బాబు, నామా రాధమ్మ, ఉప్పు సుబ్బారావు, ఇస్సాయిల్, బోటోలు లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ సమాజానికి వారంటీ

రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

రూ.2.42 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మాట్లాడుతున్న మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

కేసీఆరే తెలంగాణ ప్రజలకు గ్యారంటీ

రఘునాథపాలెం, అక్టోబర్ 1: కేసీఆరే తెలంగాణకు గ్యారంటీ, బీఆర్ఎస్ పార్టీనే తెలంగాణ సమాజానికి వారంటీ అని మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి మండలంలోని చిమ్మపుడి, కోటపాడు గ్రామాల్లో రూ.2.42 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. చిమ్మపుడిలో రూ.1.10 కోట్లు, కోటపాడు గ్రామంలో రూ.1.32కోట్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. అనంతరం మండల పరిధిలోని పలు గ్రామాల్లో జరిగిన అభివృద్ధిపై రూపొందించిన ప్రగతి నివేదికను మంత్రి ఆవిష్కరించారు. చిమ్మపుడిలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.85 లక్షలతో నిర్మాణం చేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఎస్‌డీఎఫ్ నిధులు రూ.12 లక్షలతో రెండు డొంక రోడ్లను ప్రారంభించారు. సుడా నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ లైట్స్‌ను మంత్రి ప్రారంభించారు. కోటపాడులో రూ.10లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్లు, రూ.17లక్షలతో నిర్మాణం చేసిన డొంకరోడ్లను ప్రారంభించారు. మరో రూ.40లక్షలతో ఏర్పాటు చేయబోయే బ్లాక్‌టాప్ రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన సీసీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇరు గ్రామాల ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ సర్కారే యావత్ తెలంగాణ ప్రజలకు గ్యారెంటీ, వారెంటీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల కహానీలను నమ్మవద్దని, వారి అబద్ధపు వాగ్దానాలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టాలన్నారు. అమ్మకు అన్నం పెట్టనోడు, చిన్నమ్మకు మాత్రం బంగారుగాజులు పెడతా అంటే.. అయితదా అని మంత్రి ఎద్దేవా చేశారు. ఒక్క కోటపాడు గ్రామంలోనే రూ.8.14కోట్ల నిధులతో అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. పుట్టగతులు లేని కాంగ్రెస్ పార్టీని ప్రజలు చీత్కరించిన మళ్లీ ప్రజల వద్దకు వచ్చే ప్రయత్నం చేస్తుందన్నారు. కనీసం పార్టీని నడపలేని దద్దమ్మ రాహూల్‌గాంధీ అని, ఇక్కడ కేవలం ఇద్దరి కడుపునొప్పిని ప్రజలకు అంటగడతారా అని మంత్రి ప్రశ్నించారు. రాజీనామా లేఖలో సహకరించిన బీఆర్ఎస్ నేతలకు ధన్యవాదాలు అని రాశారని, సహకరిస్తే ఎవరైనా రాజీనామా ఎలా చేస్తారని మంత్రి ప్రశ్నించారు. బీఆర్ఎస్ శ్రేణులు జబ్బు కట్టి కేసీఆరను హ్యాట్రిక్ సీఎంగా చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ గౌరీ, వైస్ ఎంపీపీ గుత్తా రవికుమార్, జడ్పీటీసీ ప్రియంక, సర్పంచ్ గొర్రె కృష్ణవేణి, గుండ్ల మత్తయ్య, గంగిరెడ్డి విజయరెడ్డి, కాంపాటి రవి, నాయకులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యం ఆదరణ ఘనం

- ప్రజలకు విశిష్ట సేవలందిస్తున్న బోనకల్లు పీహెచ్‌సీ
- గతంలోకంటే పెరుగుతున్న ఔట్ పేషంట్
- 'ఆరోగ్య మహిళ' అమలులో ముందంజ
- వైద్యసేవలకు అనేక పురస్కారాలు అందుకున్న వైద్యులు

బోనకల్లు, అక్టోబర్ 1: సీఎం కేసీఆర్ ప్రజల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించారు. సర్కార్ దవాఖానల్లో మౌలిక వసతులు కల్పించి బలోపేతం చేస్తున్నారు. ఆధునిక వైద్యపరికరాలు సమకూర్చి, వైద్యుల పోస్టులను భర్తీ చేసి వైద్యసేవలు అందించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇదే కోవలో బోనకల్లు మండల కేంద్రంలోని పీహెచ్‌సీ అన్ని వసతులు సమకూర్చుకుని ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నది. గతంలో అరకొర వసతులతో ఉన్న ఆసుపత్రి ఇప్పుడు అన్ని వసతులతో అందుబాటులోకి వచ్చింది. మైదుల్లు సాధారణ జబ్బులతోపాటు డెంగీ, మలేరియా, టైఫాయిడ్, క్షయ వంటి వ్యాధులకూ చికిత్స అందిస్తున్నారు. మహిళా ఆరోగ్య సంరక్షణ కోసం 'ఆరోగ్యలక్ష్మి'ని అమలు చేస్తున్నారు. పచ్చని మొక్కలు, గార్డెనింగ్‌లో ఇప్పుడు ఆసుపత్రి ఆహ్లాదకరంగా దర్శనమిస్తున్నది.

వసతులు ఇలా..

ఆసుపత్రి వైద్యులు గర్భిణుల ఆరోగ్యంపై దృష్టి సారిస్తున్నారు. సుఖ ప్రసవాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన కాన్పుల విభాగంలో వైద్యులు ఈ సేవలు అందిస్తున్నారు. ఆప్తి త్రిలో ల్యాబొరేటరీతో పాటు ఆరు పడకల ఇన్‌పేషంట్ గది అందుబాటులో ఉన్నది. పీహెచ్‌సీ పరిధిలో మండలవ్యాప్తంగా తొమ్మిది సబ్ సెంటర్లు ఉన్నాయి. వీటి ద్వారా సుమారు 22 గ్రామాలకు చెందిన ప్రజలకు వైద్యసేవలు అందుతున్నాయి. వైద్యసేవల కోసం ఆసుపత్రికి వచ్చిన ప్రజలకు రక్తపరీక్షలతోపాటు ఇతర వైద్యపరీక్షలు చేయాల్సి వస్తే నిపుణులు వారి శాంపిల్స్ తీసి ఖమ్మంలోని ప్రధానాసుపత్రికి పంపిస్తున్నారు. వైద్యపరీక్షల రిపోర్ట్స్ అందుకున్న తర్వాత వ్యాధి నిర్ధారణ చేసి వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

వరించిన అవార్డులు..

బోనకల్లు పీహెచ్‌సీ ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించిన కేంద్రం 2019-20, 2020-21లో వరుసగా రెండుసార్లు కాయకల్ప అవార్డు ఇచ్చింది. 2020-21లో కేంద్ర బృందం వైద్యశాలను తనిఖీ చేసి ప్రజలకు అందిస్తున్న సేవలు, వైద్యశాలలో వసతులను గర్తించి జాతీయ నాణ్యతా ప్రమాణాల వైద్యశాఖ (ఎన్‌క్వాస్) అవార్డు ప్రకటించింది. ప్రజలకు ఉత్తమ వైద్యసేవలు అందిస్తున్న వైద్యాధికారులు బాలాజీ, తాటికొండ, శ్రీకాంత్ ప్రవంతి, స్టాఫ్‌నర్స్ భవాని, ల్యాబ్ అసిస్టెంట్ యాకుబ్‌లీ ప్రభుత్వం నుంచి ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు.

24 గంటల ఆసుపత్రిగా మార్చాలని ప్రజల డిమాండ్..

పీహెచ్‌సీని 24 గంటల ఆసుపత్రిగా మార్చాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం ఆసుపత్రి ప్రతిరోజూ ఉదయం 9 నుంచి 5 గంటల వరకు మాత్రమే తెరచి ఉంటున్నది. దీంతో అత్యవసర వైద్యసేవలు అవసరమైనవారు ఖమ్మం నగరం లేదా మధిర పట్టణానికి వెళ్లాల్సి వస్తున్నది. గతంలో డెంగీ కేసులు పెరిగిన సందర్భంలో వైద్యుల ప్రజలకు 24 గంటల పాటు వైద్యసేవలు అందించారు. నిత్యం ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు స్టాఫ్‌నర్స్‌లు అందుబాటులో ఉన్నారు. కానీ ప్రస్తుతం ఒక డాక్టర్, ఒక స్టాఫ్‌నర్సు మాత్రమే అందుబాటులో ఉంటున్నారు.

రోగులకు పరీక్షిస్తున్న వైద్యుడు

ఆస్పత్రిలో పుష్పంలాగా ఉన్న మెడిషన్

'ఆరోగ్య మహిళ'తో మేలు

మా పీహెచ్‌సీ పరిధిలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నాం. గతంలో కంటే ఇప్పుడు ఓపీ పెరిగింది. ఆసుపత్రి ప్రజల మన్ననలు పొందుతున్నది. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆరోగ్య సంరక్షణ కోసమే 'ఆరోగ్య మహిళ' పథకాన్ని అమలుచేస్తున్నది. మహిళలకు వైద్యపరీక్షలు నిర్వహించి ముందుగానే క్యాన్సర్ వంటి జబ్బులను గుర్తించి చికిత్స అందిస్తున్నది. పీహెచ్‌సీ పరిధిలో ఇప్పటివరకు 1,500 మందికి పరీక్షలు నిర్వహించాం. 325 మందిని జిల్లా ఆసుపత్రికి రిఫర్ చేశాం. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 35 ప్రసవాలు చేశాం. ప్రతిరోజూ 100- 150 మందికి వైద్యపరీక్షలు చేస్తున్నాం.

– డాక్టర్ ప్రవంతి, పీహెచ్‌సీ వైద్యాధికారి, బోనకల్లు

1. మహాత్మా గాంధీ ఎక్కడ జన్మించారు?
2. వార్దా ఆశ్రమం ఎక్కడ ఉన్నది?
3. గాంధీజీని తొలిసారిగా 'మహాత్మా' అని పిలిచింది ఎవరు?

పజిల్ బాక్స్

You know New York, you need New York, you know you need unique New York

రంగేయండి

చుక్కల ఆధారంగా బొమ్మ దీసి, రంగులు వేయండి.

ఆ పదమేంటి?

ఇచ్చిన ఆధారాలను బట్టి సరైన పదాన్ని కనుక్కోండి.

పెద్దల మాట

నవ్వడం, నవ్వించడం అలవాట్లైతే.. జీవితంలోని ఒడుదొడుకులు నిన్నేమీ చెయ్యలేవు.

- మహాత్మా గాంధీ

కథ

పిట్ట ప్రశ్నలు

తె. అతిరథ్ రెడ్డి
5వ తరగతి.

పదబ్రహ్మ

కింది పదంలోని అక్షరాల సాయంతో ఎన్ని కొత్త పదాలను సృష్టించగలరో మీరూ చూడండి.

Examination

Ex : Nation

కార్టూన్ కార్నర్

ఒకేలా కనిపిస్తున్న ఈ రెండు చిత్రాల్లో 10 తేడాలున్నాయి. అవేంటో కనిపెట్టండి.

8. స్లైడింగ్ పజిల్ (ఎడమవైపు) 2. 1. పిల్లలూ! మీరు గీసిన బొమ్మలు, రాసిన కథలు, జోక్స్ మాకు పంపండి. బాగుంటే ప్రచురిస్తాం. మా చిరునామా : zindagi@ntnews.com